www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు


ఆదివారం 29, సెప్టెంబర్ 2024 పేజీలు: 04



# జనగామ డీసీసీ ప్రెసిడెంట్‌గా ఝాన్సీరెడ్డి!



- ఝాన్సీరెడ్డికి జిల్లా అధ్యక్ష పదవి ఇచ్చే ఆలోచనలో కాంగ్రెస్ అధిష్టానం
- పాలకుర్తికే పరిమితం కాకుండా పార్టీ బలోపేతానికి పగ్గాలు ఇవ్వనుందా..
- గాంధీ భవనంలో సుధీర్ఘ చర్చలు
- ఝాన్సీరెడ్డి వైపే అధిష్టానం మొగ్గు






హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-సెప్టెంబర్ 28:

**ప్రజల పక్షపాతి పాలకుర్తి జేజేమ్మ..**

మచ్చలేని నేత చేతికెముకలేని దాత. దవాఖానలు, పాఠశాలలు, గ్రామపంచాయతీల భవనాలు కట్టించడం, రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించడం. ఇలా ఒకటా.. రెండా..! అనేకం ప్రజారంజక కార్యక్రమాలు చేపట్టుతోంది. హనుమాండ్ల ఝాన్సీరెడ్డి నాయకత్వంలో పాలకుర్తి నియోజక వర్గంలోని ప్రజలు కాంగ్రెస్ పథకాలు అందించే ఆరుగ్యారెంటీలతో పాటు రైతు రుణ మాఫీ అందుకుంటున్నారు.ఝాన్సీ రెడ్డి అభివృద్ధి విత్తనాలను నాటుతుంటే పాలకుర్తి నియోజకవర్గం పచ్చగా నవ్వుతోంది. ఇదే ఒరవడి జనగామ జిల్లా వ్యాప్తంగా కనపర్చాలని కాంగ్రెస్ పార్టీ జనగామా జిల్లా అధ్యక్షురాలుగా అధిష్టానం ఝాన్సీరెడ్డి పేరును ఖరారు చేసే యోచన చేస్తున్నట్లు విశ్వాసనీయ సమాచారం.అంకితభావంతో పనిచేసే బలమైన నేత జనగామ జిల్లాలో పార్టీకి గట్టి పునాది వేస్తుందని అదిష్టానం ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది.నాయకత్వ లక్షణాలు పునికిపిచ్చుకున్న ఝాన్సీరెడ్డి పార్టీని ముందుకు నడపించే సత్త ఉందని అధిష్టానం దృష్టిలో పడింది. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఎవరు ఊహించని విధంగా కాకలు తీరిన రాజకీయ ఉద్దండుడ్కైన ఎర్రబెల్లి దయాకర్‌రావును ఓడించి తన కోడలు మిగతా 2లో..



## పథకాలకు పాతరేసి.. సీఎం ఫోటోలతో జాతరా?

- ఇదేనా ముఖ్యమంత్రి దసరా కానుక
- ప్రభుత్వ ఉద్యోగుల డిఏలకు దిక్కేలేదు
- ఎకరాకు 7500 రైతు భరోసా ఏది?
- అరకొర రుణమాఫీతో చేతులు దులుపుకొని అన్నదాతలను బ్యాంకుల చుట్టూ తిప్పడం ఏంటి?
- వ్యవసాయ రంగాన్ని భ్రష్టు పట్టిస్తున్నారు
- రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్రంగా స్పందించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

2 లో

## అర్హులైన నిరుపేద జర్నలిస్టులకు 'డబుల్' ఇండ్లు కేటాయించాలి

- రెండోసారి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పొందిన జర్నలిస్టులను గుర్తించి తొలగించాలి
- జర్నలిస్టులు కాని వారిని, అనర్హులను వెంటనే తొలగించాలి
- తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేత

2



నేటి ఫోకస్ న్యూస్

ఆదివారం 29, సెప్టెంబర్ 2024

# జనగామ డీసీసీ ప్రెసిడెంట్‌గా

# ఝాన్సీ రెడ్డి..!

(మొదటిపేజీ తరువాయి..)

మామిడాల యశస్వీరెడ్డిని గెలిపించి సంచలనం సృష్టించింది. హనుమాండ్ల ఝాన్సీరెడ్డి.ఇప్పటికి అదే ఉత్సహంతో పార్టీ కార్యక్రమాలలో నిమగ్నమవుతూ పార్టీని బలోపేతం చేస్తుంది. ఎమ్మెల్యే తన కోడలు యశస్వినిరెడ్డి కొండంత ధ్కైర్యాన్ని నూరిపోస్తు వెనుక నుండి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తుంది. ఝాన్సీ రెడ్డి జనరంజకమై జనంలో నిత్యం ప్రజల కార్యక్రమాలలో తలమునల్కె ఉండే ఇలాంటి ప్రజానేతకు కాంగ్రెస్‌పార్టీ జనగామ జిల్లా అధ్యక్ష బాధ్యతలు అప్పగిస్తే బాగుంటుందని గాంధీ భవన్‌లో ఆ పార్టీ పెద్దలు వాడీ వేడిగ చర్చలు





చేస్తున్నట్లు సమాచారం. ఏది ఏమైన పాలకుర్తి నియోజకవర్గంతో పాటు జనగామ జిల్లా కాంగ్రెస్ కంచుకోటగా మారుటకు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డికి అధ్యక్ష బాధ్యతలు ఇస్తారని జిల్లా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## అర్హులైన నిరుపేద జర్నలిస్టులకు 'డబుల్' ఇండ్లు కేటాయించాలి

తొర్రూర్, (నేటి ఫోకస్ న్యూస్)–సెప్టెంబర్ 28:

పట్టణ కేంద్రంలో శనివారం అనర్హులైన జర్నలిస్టులకు ఇచ్చిన డబుల్ బెడ్రూంల పై విచారణ జరిపించాలని స్థానిక జర్నలిస్టుల ఆధ్వర్యంలో తాహసిల్దార్ గడీల శ్రీనివాస్ కి వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జర్నలిస్టు ప్రతినిధులు సంయుక్తంగా మాట్లాడుతూ కేంద్రంలోని అన్నారం రోడ్డుకు వెళ్లే మార్గంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం సబ్బండ వర్గాలైన పేద ఎస్సీ ఎస్టీ బీసీ మరియు మైనార్టీ వర్గాల ప్రజల కోసం సర్వేనెంబర్ 117లో డబల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించగా అట్టి ఇండ్లను పేద ప్రజలకు ఇవ్వకుండా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అసెంబ్లీ ఎన్నికల ముందు స్థానిక జర్నలిస్టులకు,అర్హత లేని జర్నలిస్టులకు రెండోసారి డబల్ బెడ్ రూములు పొందిన జర్నలిస్టులకు ఇవ్వడం జరిగిందని పేర్కొంటూ గత కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే దుగ్యాల శ్రీనివాసరావు హయాంలో 12మంది స్థానిక జర్నలిస్టులకు పట్టణ కేంద్రంలోని స్థానిక ఆర్డిఓ కార్యాలయం పక్కన సర్వేనెంబర్ 304లో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వగా అట్టి స్థలాలలో వారు ఇండ్లను నిర్మించుకోవడం జరిగిందని వాటిని వృధాగా వదిలివేయడంతో అక్కడ పిచ్చి మొక్కలతో దట్టమైన కంప చెట్లతో నిండి ఉన్నాయని వాటిని సద్వినియోగం చేయక వృధాగా వదిలేయడం జరిగిందని గుర్తు చేస్తూ అదే విధంగా గతంలో శ్రీనివాసరావు హయాంలో డబల్ బెడ్రూంలు పొందిన వారే మళ్లీ 117సర్వే నెంబర్ లో ఆ12 మంది ఉండడం ఎంతవరకు సమంజసమని ఆరోపిస్తూ ఒక వ్యక్తి ప్రభుత్వం నుండి ఒకేసారి లబ్ది పొందడం జరుగుతుంది గాని రెండోసారి కూడా లబ్ధి పొందడం ఏమిటని వాపోయారు. నిజమైన,నిరుపేద జర్నలిస్టులను గత బిఆర్ఎస్ ప్రభుత్వం మరియు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వకుండా మమ్మల్ని పక్కన పెట్టడం బాధాకరమని ఒకాంతు అసహనాన్ని వ్యక్తం చేస్తూ ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి 117సర్వే నెంబర్‌లో అనర్హులైన జర్నలిస్టులు పొందిన డబల్ బెడ్ రూములను గుర్తించి వారిని తొలగించి నిజమైన వర్కింగ్ జర్నలిస్టులకు అట్టి డబుల్ బెడ్ రూమ్లును అప్పగించాలని స్థానిక జర్నలిస్టు ప్రతినిధులు అధికారులను కోరుచున్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు ప్రతినిధులు మహమ్మద్ అమీర్, ధరావత్ రాజేందర్, పెందోట కిషన్, దిలీప్, శ్రీనివాస్ యశ్వంత్, కార్తీక్ పాల్గొన్నారు.



## పథకాలకు పాతరేసి.. సీఎం ఫోటోలతో జాతరా?

వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:

ప్రభుత్వం అమలు చేస్తామన్న పథకాలకు పాతర వేసి ముఖ్యమంత్రి ఫోటోలతో జాతర చేయడమేంటని రాష్ట్ర ప్రభుత్వంపై మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. ప్రభుత్వ ఉద్యోగుల డిఏలకు దిక్కు లేదని పిఆర్సి ఊసు లేదని విమర్శించారు. ఎకరాకు 7500 రైతు భరోసా మాట ఎత్తడం మరిచారని అరకొర రుణ మాఫీతో చేతులు దులుపుకొని అన్నదాతలను బ్యాంకులు, కార్యాలయాల చుట్టూ తిప్పుతున్నారని అన్నారు. 4వేలకు ఆసరా పెన్షన్ పెంపు ఎప్పటి నుండో చెప్పడం లేదని మహిళలకు గృహజ్యోతి కింద 2,500 హామీ ఆటకెక్కిందన్నారు. కళ్యాణ లక్ష్మికి తులం బంగారం లేకపోగా ఆడబిడ్డలకు అమ్మ ఒడి కింద 12000 కేసిఆర్ కిట్ కింద 13000 మాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. గర్భవతులకు న్యూట్రిషన్ కిట్ కట్ చేసి బతుకమ్మ చీరలు నిలిపివేయడంతో నేతన్నల బతుకుల్లో మన్ను పోశారని చెప్పారు. హైడ్రా పేరుతో పేదల కంటికి కునుకు లేకుండా కూల్చివేతలతో వారి బతుకుల్లో నిప్పులు పోస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతన్నలను ఆగం చేసి వ్యవసాయ రంగాన్ని భ్రష్టు పట్టిస్తున్నారని పేదల బతుకులు చిద్రం చేస్తున్నారన్నారు. ప్రతి కార్యాలయంలో సీఎం రేవంత్ ఫోటో అక్టోబర్ 7 లోపు పెట్టాలని ఆదేశాలు ఇవ్వడం ప్రభుత్వం వచ్చి పది నెలలైనా 6 గ్యారంటీల అమలుకు మాత్రం ఆదేశాలు ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. 6 గ్యారంటీల అమలును పట్టించుకోని ప్రభుత్వం ఆగమేఘాల మీద సీఎం ఫోటో ప్రభుత్వ కార్యాలయాల్లో పెట్టాలన్న ఆదేశాలపై ఒక ప్రకటనలో వెంటనే ఆరు గ్యారెంటీలు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఆశాస్త్రీయమైన రేషలైజేషన్ నిబంధనలు మార్చాలి

- ఎస్టియూ జిల్లా అధ్యక్షుడు కొరవి సుధాకరాచారి

తొర్రూరు, (నేటి ఫోకస్‌న్యూస్)–సెప్టెంబర్ 28:

పాఠశాలల్లో ప్రవేశపెట్టిన ఆశాస్త్రీయమైన రేషలైజేషన్ నిబంధనలు మార్చాలని ఎస్టియు టిఎస్ మహబూబాద్ జిల్లా అధ్యక్షుడు కొరవి సుధాకరాచారి డిమాండ్ చేశారు, శనివారం రాష్ట్ర జాక్టో పిలుపు తొర్రూరు మండలంలోని హరిపిరాల హైస్కూల్లో జీవో ఎంఎస్ నెంబర్ 25కి వ్యతిరేకంగా నల్ల బ్యాడ్జీలు ధరించి ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేశారు, విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఉపాధ్యాయులను నియమించడం సరైనది కాదన్నారు, ఆశాస్త్రీయమైన రేషలైజేషన్ నిలిపివేయాలని కోరారు ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం బి, వెంకటేశ్వరరావు, అనురాధ, ఉపాధ్యాయులు రవి, మధుకర్, రాజేశ్వర్, కుమార్, సంపత్, చంద్ర ప్రకాష్ , మహేందర్ ఆంజనేయులు, పిడి రాజు, నిమ్మల రవి, జి శ్రీనివాస్ , దర్గయ్య, తదితరులు పాల్గొన్నారు.



## కార్మిక వర్గ ప్రయోజనాలు కాపాడే శక్తులుగా బలపడాలి

- ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఎస్.బాలరాజు

తొర్రూరు, (నేటి ఫోకస్ న్యూస్)–సెప్టెంబర్ 28:

ట్రేడ్ యూనియన్ చట్టాలు నిర్మాణంపై ఆయన మాట్లాడుతూ మహబూబాద్ జిల్లా ఏఐటీయూసీ శిక్షణ తరగతులు తొర్రూరు డివిజన్ కేంద్రంలోని లయన్స్ భవనంలో ప్రారంభించుకోవడం జరిగింది. ఈ యొక్క తరగతు ప్రారంభం ముందు అరుణ పథకాన్ని ఏఐటియుసి నాయకులు హెూమ బిక్షపతి ఆవిష్కరించారు. ఈ తరగతిలో ప్రిన్సిపాల్‌గా బి.అజయ్ సారథి రెడ్డి వహరించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాలరాజు మాట్లాడుతూ.. 1920 అక్టోబర్ 31న ఆవిర్భవించిన మొదటి జాతీయ కార్మిక సంఘం ఏఐటీయూసీ స్వాతంత్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించి నాటి నుండి నేటి వరకు కార్మికుల హక్కుల కోసం ఉద్యమిస్తూ కార్మిక చట్టాలను సాధించిన చరిత్ర ఏఐటీయూసీకి ఉంది సంఘటితరంగా మరియు అసంఘటితరంగా ఆర్థిక రంగా ఉద్యోగ కార్మికుల హక్కుల కోసం ఆయా రంగాల్లో అనుబంధం సంఘాల ఏర్పాటు చేసి నిరంతరం ఏఐటీయూసీ పోరాడుతుంది. కేంద్రంలోని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి సర్కారు అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులు సాధించుకున్న 44 చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లాగా సవరించి కార్మికుల హక్కులను కాలరాడం జరుగుతుంది ముఖ్యంగా బిజెపి ప్రభుత్వం కార్మికుల పక్షాన కాకుండా కార్పొరేట్ శక్తులకు అనుగుణంగా వ్యవహరిస్తున్న విషయం అందరికీ తెలిసిందే అసంఘటితరంగా కార్మికుల కోసం సమగ్ర సంక్షేమ చట్టం అమలు చేయాలి..సివిల్ సప్లై రైస్ మిల్లు వ్యవసాయ మార్కెట్ యార్డు ట్రాన్స్పోర్ట్ హమాలీలు అన్ని రకముల కార్మికుల కోసం సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేయాలి అని అన్నారు. కామ్రేడ్ మేకల శ్రీనివాసరావుఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఆవిర్భవం– పోరాటాలపై బోధించారు.. సీతా మహాలక్ష్మి రాష్ట్ర అంగన్వాడీ టీచర్స్ హెల్పర్ అసోసియేషన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి.సంఘం నిర్మాణంపై బోధించారు. మాజీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు తమ్మెర. విశ్వేశ్వరరావు మాట్లాడుతూ హమాలీ కార్మికులు సంఘం బలోపితానికి కృషి చేయాలని నిర్మాణం పరంగా కార్మికులు పనిచేయాలని వారు కోరారుఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రేష పెల్లి నవీన్ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు బందు మహేందర్, వారి పల్లి వెంకన్న, ప్రభాకర్, కిరణ్ కుమార్, వీరవెల్లి రవి, వెలుగు శ్రావణ్, గణపురం లక్ష్మణ్, మంద శంకర్,మంద భాస్కర్,జ్యోతి, ఎల్లమ్మ పాల్గొన్నారు.





## మహా ప్రసాదం మా నమ్మకం కల్తీ చేసిన వారు నాయకుడైన, ఉద్యోగస్తుడైన శిక్ష పడాల్సిందే

**నేటి ఫోకస్ న్యూస్, శేరిలింగంపల్లి–సెప్టెంబర్ 28:**

శేరిలింగంపల్లి కొండాపూర్ డివిజన్ న్యూ హాఫీజ్ పేట్ ప్రేమ్ నగర్ బి బ్లాక్ హనుమాన్ గుడిలో భక్తులు సమావేశమును ఏర్పాటు చేశారు. తిరుమల తిరుపతిలో మహా ప్రసాదమైనటువంటి లడ్డు కల్తీ జరిగినందుకు శనివారం రోజు ఆంజ నేయస్వామి దేవాలయంలో వెంకటేశ్వర స్వామి నామస్మరణ చేస్తూ క్షమపూర్వక పూజా కార్యక్రమం మరియు సాంఘిక నిరసన కార్యక్రమాలు జరుపబ డ్డాయి ఈ సందర్భంగా కమిటీ వారు మాట్లాడు తూ.. తిరుపతిలో లడ్డు కల్తీ జరిగినందువలన మే ము నిరసన కార్యక్రమం తెలిపామని హిందూ స మాజం మొత్తం దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమా లు చేపట్టాలని అన్ని గుడిలలో కల్తీ పదార్థాలు విక్రయిస్తున్నారని. అరికట్టే విధంగా ప్రభుత్వాలు చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో టి.రామకృష్ణ, బి.రాజు పంతులు, శ్రీనివా సచారి, ఎ.సత్తి బాబు, శ్రీనివాస్, రూపా రెడ్డి, ఎ.లక్ష్మి టి.రాజేశ్వరి గాయత్రి, భాగ్యలక్ష్మి, జి.లక్ష్మ ణ్ రెడ్డి, గోపాల కృష్ణ, డి.రాజు, ఎ.పవన్ కుమార్, సూరజ్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## జంట గ్రామాలకు హద్దులు ఏర్పరచండి

- కలెక్టర్‌కు విన్నవించిన జంగమయ్యపల్లి గ్రామస్తులు

**పెద్దమందడి:** వనపర్తి జిల్లాలోని పెద్దమందడి మండలంలో నూతనంగా కలిపిన బలిజపల్లి, జంగమయ్యపల్లి గ్రామాలకు హద్దులు కేటాయించాలని జంగమయ్యపల్లి గ్రామస్తులు జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వ హయాంలో తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఎనిమిది వందల జనాభా కలిగిన ఒక తండాను బలిజపల్లికి కలిపి నూతన గ్రామపంచాయతీని చేసి జంగమయ్యపల్లి శివారులో ఉన్న జెడ్పి హైస్కూల్, ఉన్నత ప్రాథమిక పాఠశాల, హెల్త్ సెంటర్ వంటి ప్రభుత్వ ఆస్తులను బలిజపల్లి గ్రామపంచాయతీలో కలిపి తమకు తీవ్ర అన్యాయం చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా తమ గ్రామాలకు హద్దులు కేటాయించి ప్రభుత్వ ఆస్తులను తమ గ్రామానికి కేటాయించాలని లేకుంటే ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

### ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

# సీపిఆర్‌పై శిక్షణ శిబిరం

**నేటి ఫోకస్ న్యూస్, శేరిలింగంపల్లి–సెప్టెంబర్ 28:**

శనివారంరోజు ఉదయం గచ్చిబౌలి డివిజన్ పరిధిలో గల గుల్మొహర్ పార్క్ కాలనీలోని పార్కునం దు వాకర్స్ మరియు కాలనీ వాసులకు సీ పి ఆర్ శిక్షణ కార్యక్రమాన్ని ఫ్రెండ్స్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబో యిన రామస్వామి యాదవ్‌ఆధ్వర్యంలో సిటిజన్ హాస్పి టల్, నల్లగండ్ల వారి సౌజన్యంతో నిర్వహించడం జరి గింది. ఈ కార్యక్రమానికి అతిథులుగా డాక్టర్ దీపక్ లు ఎమర్జన్సీ సర్వీసెస్ విచ్చేసి ఈ సందర్భంగా మాట్లా డుతూ మన శరీరంలో అత్యంత ముఖ్యమైన అవయవ ము గుండె. ఇది శరీరంలో ఛాతి, ఊపిరితిత్తుల మధ్య ఉంటుంది. గుండె ఆక్సిజన్, పోషకాలను రక్తం ద్వారా శరీరంలోని అన్ని భాగాలకు సరఫరా చేస్తుంది. అయితే మారిన జీవనశైలి మరియు ఆహారపు అలవాట్ల వలన ప్రస్తుతం వయస్సు మరియు లింగభేదంతో సంబంధం లేకుండా చాలామందిలో గుండె సంబంధిత సమస్యలు ఎక్కువవుతున్నాయి. ప్రతిరోజూ వ్యాయామం చేస్తూ ఆరోగ్యంగా ఉన్న యువతలో కూడా ఆకస్మిక గుండె పోటు రావడం ఇప్పుడు ఆందోళన కలిగిస్తున్న విష యం. గుండెలోని రక్తనాళాలలో బ్లాకులు (పూడికల) వల్ల రక్తప్రసరణకు అవరోధం ఏర్పడుతుంది. ఈ కార ణంగా రక్తాన్ని గుండె సరిగా సరఫరా చేయలేకపో తుంది. దీని ఫలితంగా గుండెపోటు (హార్ట్ ఎటాక్) వస్తుంది. ఇటువంటి పరిస్థితుల్లో ప్రథమ చికిత్స (ఫస్ట్ ఎయిడ్) తెలిసి ఉండాలి. ఎవరైనా గుండెనొప్పితో ఇబ్బంది పడుతూ ఉంటే ఫస్ట్ ఎయిడ్ చేసేముందు అంబులెన్స్‌కు ఫోన్ చేయాలి. తరువాత ఆస్పిరిన్ టాబ్లెట్ వేయాలి. అప్పుడు కరోనరీ ఆర్థరీస్ లో బ్లడ్ క్లాట్స్ అనేవి బ్రేక్ డౌన్ అవుతాయి. దాంతో బ్లడ్ ఫ్లోకి ఎటువంటి ఇబ్బంది కలుగదు. దీంతో ఎటువంటి ప్రాణహాని జరుగదు. ఒకవేళ మీరు డ్రైవింగ్ చేసే సమయంలో గుండె నొప్పిగా అనిపిస్తే వెంటనే డ్రైవింగ్ చేయడం ఆపివేయాలి. ఎప్పుడైతే హార్ట్ ఎటాక్




ఎదుర్కొన్న వ్యక్తి ఊపిరి తీసుకోలేక పోతున్నాడో లేక పల్స్ అందడంలేదో అప్పుడు సీ పిఆర్ ప్రక్రియ చేయాలి. సీపిఆర్ అంటే కార్డియో పల్మనరీ రెసస్కిటేషన్ ని ఎప్పుడైతే నిర్వహిస్తారో రక్త సరఫరా జరిగి, కొంత సమయం ప్రాణాలతో ఉండగలరు. సీ.పి.ఆర్.. కేవలం మీ చేతులను మాత్రమే గట్టిగా పుష్ చేయాలి. ఛెస్ట్ మధ్యభాగంలో పుష్ చేసేటప్పుడు కొంత వేగంగా పుష్ చేయాలి. నిమిషానికి వంద నుండి నూట ఇరవై కంప్రెషన్ల వరకు చేయవచ్చు. ఇదే విధంగా అంబులెన్స్ వచ్చే వరకు లేదా మెడికల్ హెల్ప్ అందేవరకు చేయవచ్చు. ఇలా చేసి ప్రాణాలను కాపాడవచ్చు. కావున దీనిపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండటం చాలా అవసరం"లి అని తెలిపారు .గుండెపోటు లక్షణాలు, గుండెలో ఆకస్మికంగా నొప్పి రావడమే కాక, అది మెడ వరకు పాడుతుంది. ఆకస్మిక మైకము, వికారముతో చెమటలు పట్టి శరీరమంతా చల్లగ అయిపోతుంది. ఊపిరి తీసుకోవడానికి చాలా ఇబ్బంది పడుతుంటారు. ఛాతిలో నొప్పి ప్రారంభమై ఎడమచే యి, ఎడమ దవడ మరియు కుడిచేతి వరకు ఈ నొప్పి వ్యాపిస్తుంది. గుండె సంబంధిత సమస్యలు ఉంటే, గుండె సాధారణం కంటే ఎక్కువ కొట్టుకుంటుంద నీ అని తెలిపారు.

ఆరోగ్యమే మహా భాగ్యము. ఆరోగ్యకరమైన ఆహారము, శరీరానికి అనువైన వ్యాయామం, దురలవాట్లకు దూరంగా ఉండటం అనే అలవాట్లు గుండె ఆరోగ్యానికి రాచబాట వేస్తాయి. కావున ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలంటే రక్తపోటు మూత్రపిండాల వ్యాధులు, దంత వ్యాధులు, మధుమేహం మరియు కొలస్ట్రాలను నియంత్రణలో పెట్టుకోవాలి. ధూమపానము, మద్యపానము మరియు మాదకద్రవ్యాల వినియోగానికి దూరంగా ఉండాలి. నిత్య వ్యాయామం, నడక, మెడిటేషన్ ఒక నలభై నిమిషాలు చేయాలి. ప్రతిరోజు తాజా ఆకుకూరలు, కూరగాయలు, గుడ్లు, చేపలు, సీజనల్ ఫ్రూట్స్, నట్స్ మరియు డ్రై ఫ్రూట్స్, మొలకలతో పాటు పీచు మరియు క్యాల్షియం అధికంగా ఉన్న ఆహారాలను ఎక్కువగా తీసుకోవాలి. కనీసం ఐదు నుండి ఆరుగంటలు నిద్ర పోవాలి. ఈ విధమైన జాగ్రత్తలు తీసుకున్న యెడల గుండెపోటుకు దూరంగా ఉండవచ్చు అని తెలిపారు. "ప్రపంచ ఆరోగ్య సంస్థ, వరల్డ్ హార్ట్ ఫెడరేషన్ సంయుక్తంగా సెప్టెంబర్ 29న ప్రపంచ హృదయ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం ఒక నినాదంతో నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరం ' యూజ్ హార్ట్ ఫర్ యాక్షన్' అనే నినాదంతో నిర్వహిస్తున్నారు. దాని యొక్క ప్రధాన ఉద్దేశ్యం వ్యాధి రాకుండ గుండెను ఆరోగ్యంగా చూసుకోవడం, వ్యాధి రాకుండ ప్రజలలో అవగాహన కల్పించడం" అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు షేక్ ఖాసిం, %వా%. ఆనంద్, మోహన్ రావు మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు డాక్టర్ రామారావు , కృష్ణమూర్తి గారు , ఇమామ్ మరియు హస్పిటల్ ప్రతినిధి జాకీర్ హుసేన్ తదితరులు పాల్గొన్నారు.

# హామీల అమలులో ప్రభుత్వం విఫలం

- మోడీ సహకారంతోనే కంటోన్మెంట్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు..
- కంటోన్మెంట్ బోర్డ్ మెంబర్ జన్యవుల రామకృష్ణ

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్–సెప్టెంబర్ 28:**



ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని, కంటోన్మెంట్ బోర్డ్ మెం బర్ జన్యవుల రామకృష్ణ ధ్వజమెత్తారు. మీట్ యువర్ మెంబర్ కార్యక్రమంలో భాగంగా శనివారం సికింద్రా బాద్ కంటోన్మెంట్ పరిధిలోని వార్డ్ 6 నందు గల జూపి టర్ కాలనీ, కిరణ్ ఎన్‌క్లేవ్, వాహిని కాలనీ, రాధా స్వా మి, రైల్ ఎన్‌క్లేవ్ కాలనీవాసులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు వివిధ సమస్యలు రామకృష్ణ దృష్టికి తీసుకుని వచ్చారు, ము ఖ్యంగా నీటి సమస్య, డ్రైనేజీ, ఇతర అభివృద్ధి పనుల గురించి వివరించగా తన పరిధిలోని సమస్యల పరిష్కా రానికి రామకృష్ణ హామీ ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అధికారంలోకి రాకముందు అనేక హామీ లిచ్చిన రాష్ట్ర ప్రభుత్వం తీరా అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫల మైందని, మాటలతో కాలం వెళ్లదీస్తూ అన్ని వర్గాల ప్రజలను రాష్ట్ర ప్రభుత్వం మోసం చేస్తుందని దుయ్య బట్టారు. కంటోన్మెంట్ నియోజక వర్గంలో ప్రధానంగా త్రాగునీటి సమస్య ఉందని, కానీ రాష్ట్ర ప్రభుత్వం కంటోన్మెంట్ ప్రజలకు సరిపడ త్రాగునీరు సరఫరా చేయడం లేదని, ఇదివరకే ఈ విషయంపై అనేక సార్లు ప్రభుత్వానికి మరియు అధికార యంత్రాంగానికి ఫిర్యాదు చేసినప్పటికీ దున్నపోతు మీద వర్షం పడ్డట్లు అన్న చందంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఎద్దేవా చేశారు. కంటోన్మెంట్ ప్రజల నీటి సమస్యకోసం ఎక్కడివరకైనా వెళ్తామని కచ్చితంగా ప్రజలకు సరిపడ నీరు అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. కంటోన్మెంట్ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పినతల్లి ప్రేమను చూపిస్తుందని, ఇతర నియోజక వర్గాలపై ఉన్న శ్రద్ధ కంటోన్మెంట్ నియోజకవర్గం పై లేదని, కంటోన్మెంట్ అభివృద్ధి కోసం నయా పైసా ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూస్తుందని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలు, కంటోన్మెంట్ బోర్డ్ నిధులతోనే కంటోన్మెంట్ నియోజక వర్గంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి తప్పితే రాష్ట్ర ప్రభుత్వ నిధులేవి లేవని తేల్చి చెప్పారు. ప్రజలకు ఎల్లపుడూ అందుబాటులో ఉండి ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరిస్తున్న రామకృష్ణ ను పలు కాలనీ వాసులు సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో వివిధ కాలనీ అధ్యక్షులు, ప్రజలు పాల్గొన్నారు.





# పైప్‌లైన్ పగిలి నీరు వృధా..

■ పట్టించుకోని మున్సిపల్ అధికారులు..

■ అధికారుల తీరుపై కాలనీవాసుల ఆగ్రహం..

**వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్):**
వనపర్తి జిల్లా కేంద్రంలోని పదవ వార్డు సూర్య చంద్ర ప్యాలెస్ స్కూల్‌కు వెళ్లే దారిలోని విద్యానగర్ కాలనీలో గత వారం రోజులుగా మిషన్ భగీరథ ప్రధాన పైప్‌లైన్ పగిలి నీరు వృధాగా పోతున్న మునిసిపల్ అధికారులు పట్టించుకోవడంలేదని విద్యానగర్ కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాలనీలో నూతనంగా నిర్మించుకున్న ఇండ్లకు టాక్స్ ల పేరిట మున్సిపల్ అధికారులు వేలకు వేలు డబ్బులు కట్టించుకొని కనీస అవసరాలు తీర్చడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏడాదికాలంగా ప్రధాన పైప్ లైన్ నుంచి తమ ఇండ్లకు నల్లా కనెక్షన్ ఇవ్వాలని వార్డ్ కౌన్సిలర్ తో పాటు మున్సిపల్ అధికారులకు విన్నవించినప్పటికీ పట్టించుకోవడం లేదన్నారు. అసలే కాలనీకి వెళ్లాలంటే రోడ్డు మార్గం కూడా బాగా లేదని అలాంటి సందర్భంలో వారం రోజులుగా నీరు వృధాగా వెళుతూ రోడ్డు బురద మయంగా మారి కాలనీవాసులు తిరిగే పరిస్థితి లేకుండా పోయిందని అసహనం వ్యక్తం చేశారు. ఇకనైనా అధికారులు స్పందించి నీటి లీకేజీని అరికట్టి కాలనీవాసులకు మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు.



# దేశం కోసం ప్రాణాలర్పించిన విప్లవ వీరుడు భగత్ సింగ్

■ యువతకు మార్గదర్శకంగా నిలిచిన గొప్ప దేశభక్తుడు భగత్ సింగ్

■ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్-సెప్టెంబర్ 28:**
విప్లవ వీరుడు భగత్ సింగ్ అని, ఆయన పోరాటం చిరస్మరణీయమని, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ నేత జంపన ప్రతాప్ అన్నారు. న్యూ బోయిన్‌పల్లి ప్లే గ్రౌండ్‌లో కంటోన్మెంట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో షహీద్ భగత్ సింగ్ 117వ జయంతి సందర్భంగా శనివారం స్పోర్ట్స్ అసోసియేషన్ ఛైర్మన్ జంపన ప్రతాప్‌తో పాటు పలువురు హాజరై భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జంపన మాట్లాడుతూ ఆంగ్లేయులను గడగడలాడించి 23యేండ్ల వయస్సులోనే దేశం కోసం ఉరి కంభం ఎక్కినా విప్లవ వీరుడు భగత్ సింగ్ అని అయన దేశభక్తి ఆశయాలు నేటి యువతకు అనుసరనియమని కొనియాడారు. కార్యక్రమంలో స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులు ప్రభు కుమార్ గౌడ్, రెజ్లింగ్ కోచ్ సాయిబాబా యాదవ్, బండి శ్రీను, వరప్రసాద్, ముఖేష్ యాదవ్ పాల్గొన్నారు.

# వరద బాధితులను ఆదుకోవాలి

## కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి



**తొర్రూరు, (నేటి ఫోకస్‌న్యూస్)-సెప్టెంబర్ 28:**
ఇటీవల భారీగా కురిసిన వర్షాలతో నష్టపోయిన వరద బాధితులను ప్రతి ఒక్కరు అండగా నిలవాలని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన ఖమ్మం జిల్లా వరద బాధితుల సహాయార్థం తెలంగాణా ఐక్యకలాకారులు టిపిసిసి సాంస్కృతిక అధ్యక్షులు చక్రాల రఘు,నిరుద్యోగ కళాకారుల సంఘం అధ్యక్షులు అనువోజు వెంకటేశం, దరువు అంజన్న, నకిరేకంటి కిరాణన్నా ఆదేశాల మేరకు కళాకారులు వరద భాధితుల సహాయార్థం సీఎం సహాయా నిధి కోసం శనివారం డివిజన్ కేంద్రంలోని మానుకోట జిల్లా కలకారులు నిధులను సేకరించారు.అందులో భాగంగా పేదల పెన్నిధి పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిని కలవడంతో స్పందించి వరద భాధితుల సహాయర్థం రూ.5016 తక్షణమే అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో కళాకారుల పాత్ర కీలకమని అన్నారు. రాబోయే రోజుల్లో కళాకారులు మంచి కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. తెలంగాణ ఉద్యమంలో పనిచేసిన ఉద్యమకారులకు రాష్ట్ర ప్రభుత్వం విధాలుగా అండగా ఉంటుందన్నారు. కళాకారులకు భోజన వసతి కల్పించిన మున్సిపల్ 2వ కౌన్సిలర్ తూనం రోజా ప్రభుదాస్,కాంగ్రెస్ నాయకులు తూనం శ్రవణ్ కుమార్ లకు ఝాన్సీ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంజి విజయ్ పాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంచు సంతోష్,కళాకారుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కేద్దాసు రమేష్,పగిడిపాలా వెంకట్రావ్, టిపిసిసి సాంస్కృతిక విభగాం సభ్యులు పంజాల బుచ్చిరాములు గౌడ్,కడారి ఉప్పలయ్య, రావుల పాపయ్య, జి.వెంకన్న, స్వప్న ఉపేంద్ర. ప్రభాకర్ రామూర్తి, జంపయ్య, వెంకన్న, సురేష్, సాగర్ శ్రీకాంత్, సంబరాజు పాల్గొన్నారు.



# సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి దసరా పండుగ చేసుకుని ఇక్కడే!

**అచ్చంపేట, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి)- ఆర్.భరత్ సెప్టెంబర్ 28:**
రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఎనుముల రేవంత్ రెడ్డి తన స్వగ్రామమైన నాగర్ కర్నూల్ జిల్లా వంగూరు మండలం కొండారెడ్డిపల్లి గ్రామానికి రెండోసారి దసరా పండుగ సందర్భంగా రానున్నారు.ఈ నేపథ్యంలో సీఎం సొంతూరైన కొండారెడ్డిపల్లి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కలెక్టర్ ఆధ్వర్యంలో బాదావత్ సంతోష్ ఇప్పటికే పలుమార్లు అన్ని శాఖలకు సంబంధించి సమీక్షలు నిర్వహించారు.ఈ నేపథ్యంలో శనివారం మరోసారి కలెక్టర్ ఇతర శాఖల అధికారులతో కలిసి గ్రామంలో పర్యటించి సమీక్ష నిర్వహించారు. అన్ని అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేసేలా అధికారులకు దిశా నిర్దేశం చేశారు.రాష్ట్రంలోని పైలెట్ ప్రాజెక్టుగా కొండారెడ్డిపల్లి గ్రామం రోల్ మోడల్ గా ఉండేలా సంపూర్ణంగా సోలార్ చర్యలు చేపడుతున్నారు.ఈ నేపథ్యంలో దసరా పండుగ రోజు సీఎం రేవంత్ రెడ్డి వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు.అందుకు సంబంధించి హెలిప్యాడ్ నిర్మాణం కోసం స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దేవసహాయం, కొండారెడ్డిపల్లి అభివృద్ధి పనుల నోడల్ అధికారి డాక్టర్ జీవీ రమేష్, పీడీడీఆర్డీఏ చిన్న ఓబులేసు, జిల్లా విద్యుత్ శాఖ అధికారి వెంకటేశ్వర్లు, కల్వకుర్తి ఆర్డీవో శ్రీను, వంగూరు మాజీ జెడ్పీటీసీ కేవీఎన్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, కొండారెడ్డిపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

# కేశవ నగర్, గౌలిదొడ్డిలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు పరిశీలించిన కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

**నేటి ఫోకస్ న్యూస్, శేరిలింగంపల్లి-సెప్టెంబర్ 28:**
శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ కేశవనగర్ మరియు గౌలిదొడ్డిలో రూ.50 లక్షలతో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులు ఈ రోజు కాలనీ వాసులతో కలిసి పరిశీలించిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి. ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ కాలనీ వాసులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా లెవెల్స్ సరి చూసుకుంటూ వీలైనంత త్వరగా సిసిరోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేయాలని అధికారులకు మరియు కాంట్రాక్టర్‌కు వారు సూచించారు.డివిజన్ పరిధిలో ఏ సమస్య ఉన్న తన దృష్టికి తెచ్చిన వెంటనే పరిష్కరిస్తున్నట్లు వారు తెలిపారు. గచ్చిబౌలి డివిజన్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే తన లక్ష్యమన్నారు.ప్రజలకు మేలైన మౌలిక వసతుల కల్పనకు పూర్తిగా కట్టుబడి ఉన్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ ఉపాధ్యక్షులు తిరుపతి, సీనియర్ నాయకులు భిక్షపతి, శేఖర్, బాలకృష్ణ, హనుమంతు, గణేష్,సుమన్ ప్రసాద్, శ్రీను, రాజు,గోవింద,నగేష్, ఆనంద్, సుధాకర్, బాలయ్య, యాదయ్య ,ఎల్లమ్మ, పద్మ,వర్క్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్,స్థానిక నేతలు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## ప్రతిభ కనబరిచిన పరిచిన విద్యార్థినికి ప్రశంస పత్రం అందజేసిన ఎమ్మెల్యే వంశీకృష్ణ

**అచ్చంపేట, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి)- ఆర్.భరత్ సెప్టెంబర్ 28:**
నాగర్కర్నూల్ పట్టణ కేంద్రంలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఎయిడ్స్, కౌమారహావిద్య పై పోస్టర్ మేళా పోటీ నిర్వహించారు. అచ్చంపేటలోని ఇచ్ దయాన్ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థి ఈశ్వర్ చంద్ర జిల్లాలో మొదటి స్థానంలో నిలిచాడు. ఈ సందర్భంగా శనివారం స్థానిక ఎమ్మెల్యే వంశీ కృష్ణ, జిల్లా విద్యాధికారి గోవిందరాజులు ప్రశంసా పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ జీవన్ కుమార్, ఏ ఏంఓ షర్ఫుద్దిన్, పాఠశాల ప్రిన్సిపాల్ నవీన్ కుమార్, పాండు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా లక్కాకుల జన్మదిన వేడుకలు

- కేక్ కోసి శుభాకాంక్షలు తెలిపిన శ్రేయోభిలాషులు

**వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:**
వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్కాకుల సతీష్ కుమార్ 56వ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అభిమానులు, శ్రేయోభిలాషుల మధ్య శనివారం రాత్రి తన నివాసంలో అత్యంత ఘనంగా జరుపుకున్నారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో అత్యధికంగా యువత పాల్గొని కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే స్థానిక శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఫోన్ లో ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ, ప్రముఖ వ్యాపారవేత్త ఎస్ ఎల్ ఎన్ రమేష్, జర్నలిస్ట్ శ్రీనివాస యాదవ్, కౌన్సిలర్లు బాపనిపల్లి వెంకటేష్, ఎల్ఐసి కృష్ణ, రవి యాదవ్, విభూది నారాయణ, నందిమల్ల శ్యాం కుమార్, చీర్ల సత్యం సాగర్, నక్క రాములు యాదవ్, నాయకులు ఖాజా బాబా, అస్లాం, లతీఫ్, ఫజల్, శశివర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ డివిజన్ స్థాయి క్రీడోత్సవాలు సెలక్షన్

- విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసిన శాసనసభ్యులు చిక్కుడు వంశీకృష్ణ




**అచ్చంపేట, (నేటి ఫోకస్న్యూస్ ప్రతినిధి)-ఆర్.భరత్ సెప్టెంబర్ 28:**
అచ్చంపేట పట్టణంలోనే సాయి నగర్ కాలనీలో జిల్లా పరిషత్ ఉన్నంత బాలుర పాఠశాలలో నిర్వహించిన 68వ స్కూల్స్ గేమ్ ఫెరడేసన్ డివిజన్ స్థాయి సెలక్షన్ లో భాగంగా స్థానిక ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ క్రీడలతోనే మానసిక సాగర కంగా ఉల్లాసంగా ఉంటారు ... ప్రభుత్వం క్రీడాభివృద్ధికి అధిక మొత్తంలో నిధులు కేటాయిస్తూ విద్యార్థులను క్రీడారంగంలో మరింత ఉన్నతంగా రాణించడానికి అన్ని రకాల వసతులు సదుపాయాలు కల్పిస్తుంది. అన్నారు. అదేవిధంగా డివిజన్ స్థాయిలో సెలక్షన్ క్రీడాకారులందరూ జిల్లా స్థాయిలో అచ్చంపేట నియోజకవర్గం నుంచి అత్యధికంగా సెలక్షన్ అయి రాష్ట్రస్థాయిలో రాణించి అచ్చంపేట నియోజకవర్గం మంచి పేరు సంపాదించాలని తెలియజేశారు అదేవిధంగా. 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ డివిజన్ డివిజన్ స్థాయి లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను ప్రధానము చేయడం జరిగినది. అదేవిధంగా అచ్చంపేట నియోజకవర్గం లో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ కొరకై 60 లక్షల రూపాయలు మంజూరు కావడం జరిగింది త్వరలోనే పనులు ప్రారంభించి నిరుద్యోగ యువతీ యువకులు పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నటువంటి యువకులందరూ కూడా ఈ యొక్క అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ ను ఉపయోగించుకొని విద్యార్థులు నిరుద్యోగులు అందరు కూడా సదవకాశాన్ని ఉపయోగించుకోవాలి అచ్చంపేట నియోజకవర్గంలో ప్రతి మండలంలో కూడా రాజీవ్ గాంధీ మినీ స్టేడియాన్ని ఏర్పాటు చేయబోతున్నాం పైలెట్ ప్రాజెక్టుగా మూడు మండలాలను తీసుకోవడం జరిగింది. త్వరలో అచ్చంపేట పట్టణంలో ఉన్నటువంటి ఎన్టీఆర్ స్టేడియం ను రాజీవ్ గాంధీ సడెన్ గా మారుస్తూ అన్ని రకాల వసతులతో ఏర్పాటు చేయడానికి త్వరలో ప్రణాళికలు రూపొందించి ఏర్పాటు చేయబోతున్నాను. నల్లమల ప్రాంతంలో ఉన్నటువంటి విద్యార్థులు విద్యార్థులు మట్టిలో మాణిక్యాలు వారిలో జ్ఞాపణ్యాలను వెలికి తీయడానికి ప్రభుత్వం తన వంతు సహాయంగా చేయడానికి ఎల్లవేళలా రుణపడి ఉంటున్నాం విద్యార్థులందరూ కూడా విద్య పైన ప్రత్యేక శ్రద్ధ పెట్టి చదువుకొని నియోజకవర్గ రాష్ట్రస్థాయిలో జిల్లా స్థాయిలో మంచి పేరు ప్రతిష్టలు ర్యాంకులు తీసుకురావాలని విద్యార్థులను కోరడమైనది. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా విద్యాధికారి మరియు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వ్యాయామ ఉపాధ్యాయులు రాజకీయ నాయకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అబ్కారీ ఆఫీస్‌లో సీసీ కెమెరాలు మాయమైన ఘటనపై విచారణ చేపట్టాలి

- ఎత్తుకెళ్లిన సిబ్బందిపై పోలీస్ కేసు పెట్టాలి
- బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్

**వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:**
వనపర్తి జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ కార్యాలయంలో సీసీ కెమెరాలు మాయమైన ఘటనపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం వనపర్తి అడిషనల్ కలెక్టర్ నగేష్ ను కలిసి సమస్య తీవ్రతను వివరించారు. ఈ సందర్భంగా రాచాల మాట్లాడుతూ ఎక్సైజ్ సూపరింటెండెంట్ వినయ్ ప్రభు గత మూడు నెలలుగా విధులకు హాజరు కాకుండా ఇంటివద్దకే హాజరు రిజిస్టరు తెప్పించుకుని సంతకాలు చేసి జీతం తీసుకుంటున్నాడని, అతనిపై చర్యలు తీసుకోవాలని గురువారం కలెక్టర్ ఆదర్శ్ సురభికి ఫిర్యాదు చేసిన నేపథ్యంలో సాక్ష్యాలు దొరకకూడదనే ఉద్దేశంతోనే శుక్రవారం కెమెరాలు మాయం చేసినట్లు వినయ్ ప్రభుపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయన్నారు. కలెక్టరేట్ కార్యాలయంలోనే ఇలా జరగడం జిల్లాలో తీవ్ర చర్చనీయాంశమైందని, ఈ ఘటనపై త్వరితగతిన విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిసి పొలిటికల్ జెఎసి నాయకులు రాఘవేందర్ గౌడ్, బాలరాజు యాదవ్, భరత్,మహిందర్ నాయుడు, శివ గౌడ్, రవి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.
















# ప్రజా ప్రభుత్వంలో మహిళలకే అధిక ప్రాధాన్యత

## ప్రకృతితో ప్రజలకు ఉండే సంబంధాన్ని తెలిపే బొడ్డెమ్మ పండుగ: నియోజకవర్గ ఝాన్సీ రాజేందర్ రెడ్డి

**రాయపర్తి, (నేటి ఫోకస్ న్యూస్)-సెప్టెంబర్ 28:**

మండలం కేంద్రంలోని మైలారం గ్రామంలోనీ వివిధ వార్డులలో తెలంగాణ రాష్ట్ర సాంస్కృతి సాంప్రదాయాలకు చిహ్నమైన బొడ్డెమ్మ (గౌరమ్మ) పండుగను గ్రామస్తులు ఘనంగా నిర్వహించగా ఉత్సవ వేడుకలలో స్థానిక మహిళలతో కలిసి సంస్కృతిక కోలాట నృత్యాలు ఉత్సవ వేడుకల్లో పాల్గొన్న నియోజకవర్గ ఇంచార్జి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఈ సందర్భంగా ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి గారు మాట్లాడుతూ.. ప్రకృతితో మనిషికి ఉండే సంబంధాన్ని స్పష్టంగా తెలిపే పండుగాలే బొడ్డెమ్మ బతుకమ్మ పండుగలు ప్రత్యేకించి తెలంగాణ ఆడపడుచులకు అన్ని పండుగలలో కేల్లా పెద్ద పండుగ స్త్రీలలో ఉన్న ఆధ్యాత్మికమైన శక్తికీ ప్రతిరూపకంగా ఈ పండుగను జరుపుకుంటారని తెలిపారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో స్త్రీలు ఎంతో గౌరవంతో ఉంటున్నారని, ప్రభుత్వం మహిళలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని, గృహలక్ష్మి, మహాలక్ష్మి, పథకాలు ఇందుకు ప్రత్యక్ష నిదర్శమని, మహిళలను అన్ని విధాలుగా ముందుకు తీసుకురావడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హమ్య నాయక్, మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, నియోజవర్గ నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, యాకూబ్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు ఐరెడ్డి ఎల్లారెడ్డి, ఉల్లెంగుల నర్సయ్య, యాదగిరి, గబ్బెట బాబు, మరియు మండల ముఖ్య నాయకులు, స్థానిక నాయకులు,ఆడపడుచులు, తదితరులు పాల్గొన్నారు.




## నల్లమల్లలో గొర్రె కాపరుల సమస్యలు పరిష్కరించాలని

# డీఎఫ్ఓను కోరిన యాదవ సంఘం

**అచ్చంపేట, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి)-ఆర్.భరత్ సెప్టెంబర్ 28:**

మన్ననూర్ పట్టణంలోని ఫారెస్ట్ క్యాంప్ ఆఫీస్ దగ్గర గొర్రె కాపరుల యొక్క సమస్యపై ఫారెస్ట్ డీఎఫ్ఓ రోహిత్ గోపిడి ని కలిసి గొర్రె కాపరుల సమస్యపై తెలుపగా వారితో డి ఎఫ్ ఓ రోహిత్ గోపిడి మాట్లాడుతూ గొర్రె కాపరుల సమావేశం ఏర్పాటు చేయండి వారికి ఏ సమస్య లేకుండా సహకరిస్తానని తెలియజేయడం జరిగినది. అదేవిధంగా అడవిలో పాటించవలసిన నియమ నిబంధనలు వారితో పంచుకుంటానని అడవి చట్టాల గురించి వారికి క్లుప్తంగా తెలిస్తే వారు కూడా కొన్ని జాగ్రత్తలు పాటిస్తారు కావున వారితో సమావేశము ఏర్పాటు చేసి వారికి అన్ని రకాలుగా సహకరిస్తానని తెలియజేయడం జరిగినది. యాదవ సంఘం ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు అఖిల భారత యాదవ మహాసభ కాశన్న యాదవ్ కాంగ్రెస్ పార్టీ పదర మండల అధ్యక్షులు రామలింగ యాదవ్, జబ్బు వెంకటేష్ యాదవ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జాల మల్లయ్యయాదవ్,అమ్రాబాద్ మండలం కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండలాధ్యక్షులు దొడ్ల మహేష్ యాదవ్,అచ్చంపేటయూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పట్టణం శ్రీనివాస్ యాదవ్, యాదవ సంఘం తాలూకా యువ నాయకులు మల్లేష్ యాదవ్ యాదవ సంఘం నాయకులు జిటి యాదవ్ యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.






## ఉమామహేశ్వర ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు తీసుకున్న పరంగి రవి..

**అచ్చంపేట, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి)-ఆర్.భరత్ సెప్టెంబర్ 28:**

శ్రీ ఉమామహేశ్వర ప్రభుత్వ డిగ్రీ కళాశాల కొండనాగులు ఎఫ్ఎసి ప్రిన్సిపాల్గా పరంగి రవి శుక్రవారం నాడు బాధ్యతలు తీసుకున్నారు. కళాశాల సిబ్బంది ఆయనకు శాలువా కప్పి నాఘణంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పరంగి రవి మాట్లాడుతూ మారుమూల ప్రాంతంలో ఉన్న ఈ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ప్రత్యేక గుర్తింపు తెచ్చేందు నా వంతు కృషి చేస్తానని, విద్యార్థుల భవిష్యత్తుకు మోడల్ కాలేజీగా తీర్చిదిద్దుతానని తెలియజేశారు. తాను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే తన విద్యాభ్యాసాన్ని పూర్తి చేసానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది అదేవిధంగా విద్యార్థులు పాల్గొన్నారు.